క్లుప్తంగా...

నేడు ఖాజాగూడలో బోనాలు

రాయదుర్గం: ఖాజాగూడలో కాటమయ్యస్వామి బోనాల వేడుకలను సోమవారం నిర్వహించేందుకు కాటమయ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఖాజాగూడలోని కాటమయ్య దేవాలయం వద్ద సాయంత్రం 5 గంటలకు బోనాల వేడుకలు, తొట్టెల ఊరేగింపు ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అసోసియేషన్ సభ్యులు కోరారు.

నేడు పీహెచ్‌సీలో భవన నిర్మాణానికి శంకుస్థాపన



రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోహిజా గ్రూపు సీఎస్ఆర్ నిధులతో నిర్మించే నూతన భవనానికి సోమ వారం శంకుస్థాపన చేయనున్నట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాంధీ హాజరవుతారన్నారు. అదే విధంగా గోపీనగర్‌లో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనాన్ని కూడా ప్రారంభిస్తారన్నారు.

రాయదుర్గంలో ప్రత్యేక క్యాంపెయిన్

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలోని జీహెచ్‌ఎంసీ భవనంలో ఆదివారం బీఎల్‌ఓలు, జీహెచ్‌ఎంసీ అధికారుల ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాలలో బీఎల్‌ఓలు, అధికారులు అందుబాటులో ఉండగా పలువురు వచ్చి తమ పేర్లతో పాటు తప్పొప్పులను సరి చేసుకున్నారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్



మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

శేరిలింగంపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన మురళికి మంజూరైన రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ మంజూరు పత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. అర్హులంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణ గౌడ్, రాజేందర్ పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

శేరిలింగంపల్లి: రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఆర్‌పీఎఫ్ పోలీసుల వివరాల ప్రకారం.. శనివారం రాత్రి లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో రెండో ప్లాట్ ఫామ్ వికారాబాద్ వెళ్లే మార్గంలో గుర్తు తెలియని వ్యక్తి (55) పట్టాలపై పడుకున్నాడు. పర్బనీ రైలు వెళ్లడంతో తల తెగి పూర్తిగా చితికిపోయింది. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'



గోల్కొండ: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన షేక్‌పేట్‌లో ఇంటింటికీ తిరిగి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆయన స్థానికులను కోరారు. ఆయన వెంట షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ తదితరులున్నారు.

PUBLIC NOTICE

The general public is hereby informed that my client is purchasing the below mentioned schedule of properties from its owners namely **1) Sri Mandadi Ravindranath Chowdari**, S/o Jaminiganesh, R/o H.No.3-213, Ground Floor, Venkata Nivas, Road No.12, Ayyappa Society, Madhapur, Ranga Reddy District and **2) Marella Manohar**, S/o M.Gangaiah, R/o H.No.Regada, Peda Alavala Padu, Prakasam District. AP., for a valuable sale consideration. My client has already paid substantial amount as part of sale consideration, by entering into an agreement with the above said owners. My client intends to complete the sale transaction by paying the balance sale consideration within a short period. If anyone has any objections for the above said transaction or if there are any third-party claims over the schedule of properties, they may contact me with relevant documents, **within 5 days** from the date of publication of this notice. Inspite of this notice if no objections/third-party claims are received, my client will proceed to complete the sale transaction, treating that there are no objections from anyone and there are no third-party claims over the schedule of property.

SCHEDULE OF PROPERTIES: -

All that, the open Plot No. 4/parts an extent of 360 square Yards., out of 1050 Sq.Yards., "PREMIER VILLAS" in Survey Numbers 304/6 and 304/7, situated at Pedda Mangalaram Village, Moinabad Mandal, Ranga Reddy District., Bounded as:- North: Plot No.4/Part, South: 25" feet road, East: Plot No.4/Part, West: 30" feet Road.

Sd/- C. MAHESH GOUD,
CH. JAYARATNAM, Advocates.
Plot No.9, Sri Raja Rajeswari Complex, Opp: Chevella Bus stop, Main Road, Moinabad, R.R. Dist. Cell : 9908518008
Date : 03.09.2023. Place: Moinabad

ప్రజా అవసరాలకనుగుణంగా అభివృద్ధి



మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్ భవన చిత్రాన్ని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

మణికొండ: మున్సిపాలిటీలలో ప్రజా సమస్యలు, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో ఆదివారం ఆయన రూ. 2 కోట్లతో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్, రూ. 44లక్షలతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీల పరిధిలో పెరుగుతున్న ప్రజలకు అనుగుణంగానే సమస్యలు, అవసరాలు పెరుగుతున్నాయన్నారు. వాటిని ఎప్పటికప్పుడు తెలుసుకుని తీర్చేందుకు నిధులను కేటాయించి పనులను చేపడుతున్నామన్నారు.

- పేద ప్రజలు వివాహాలు, శుభకార్యాలను నిర్వహించాలంటే ఇళ్ల వద్ద స్థలాలు లేక ఫంక్షన్‌హాళ్లను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. దీంతో వారికి రూ. 25 వేల నుంచి లక్షల్లో అధిక భారం పడుతుందన్నారు. – ప్రజలు ఉచితంగా వేడుకలను నిర్వహించుకునేలా మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్‌ను నిర్మించాలని మంచిరేవుల నాయకులు, ప్రజలు కోరారన్నారు. స్థలం అందుబాటులో ఉండటంతో వెంటనే నిధులను కేటాయించి అధునాతనంగా నిర్మాణం చేపట్టేందుకు పనులను ప్రారంభిస్తున్నామన్నారు.



అంబేడ్కర్ కమ్యూనిటీహాల్ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

- ఇదే తరహాలో మున్సిపాలిటీల్లో స్థలాలు ఉన్న గ్రామాల్లో ఇలాంటి ఫంక్షన్‌హాళ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్నింటిని నిర్మిస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డి.రేఖాయాదగిరి, వైస్ చైర్మన్ జి.వెంకటేష్ యాదవ్, కమిషనర్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగపూర్ణశ్రీనివాస్, లంకల పద్మావీరారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, వైస్ చైర్మన్ ఎం.ప్రవీణ్‌యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆర్.నర్సింహ, మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కృష్ణభగవాన్‌రెడ్డి, నాయకులు ఈశ్వరయ్య, బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, క్రాంతి, ప్రభు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉపకమిషనర్ రవికుమార్

మైలార్‌దేవ్‌పల్లి: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరులిస్టులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఉపకమిషనర్ రవికుమార్ తెలిపారు. ఆదివారం సర్కిల్ పరిధిలో ఓటరు నమోదు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మైలార్‌దేవ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 363, 364, 365, 366, 367 పోలింగ్ కేంద్రాలను సందర్శించి బీఎల్‌ఓలకు పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా ఓటుహక్కు కలిగి ఉండాలన్నారు. 18 ఏళ్లు పూర్తిచేసుకున్న యువతీయువకులు ముందుకొచ్చి కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటరుకార్డుల్లో ఎలాంటి తప్పులున్నా.. వాటిని ఫామ్ పూర్తిచేసి సరి చేసుకోవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ఎన్నికల కమిషనర్ ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని ప్రజలంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం



కాశమోని శ్యామ్‌రావును సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

రాజేంద్రనగర్: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత కాశమోని శ్యామ్‌రావుముదిరాజ్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలకు మదర్ థెరిస్సా అవార్డుతో సత్కరించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దారమోని సురేష్ ముదిరాజ్, సలహాదారులు డి.రమేష్‌ముదిరాజ్, సెక్రటరీ రెడ్డిమోని సుధాకర్‌ముదిరాజ్, నడికూడి నర్సింగ్‌రావుముదిరాజ్ తదితరులున్నారు.

'బీఆర్‌ఎస్ అనుచరులకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు'



విక్రమ్‌గౌడ్

అబిడ్స్: డబుల్ బెడ్‌రూమ్‌లను బీఆర్‌ఎస్ అనుచరులకే బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేటాయించడం దారుణమని రాష్ట్ర బీజేపీ యువ నాయకుడు ఎం.విక్రమ్‌గౌడ్ ఆరోపించారు. కేవలం బీఆర్‌ఎస్ శ్రేణులుగా చలామణి అవుతున్నవారికే అధికశాతం డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం విక్రమ్‌గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. నగరంలో కేవలం 11,700 మందికి మాత్రమే డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇచ్చి బీఆర్‌ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. బీజేపీ ఆధ్వర్యంలోనే పేదలకు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని విక్రమ్‌గౌడ్ డిమాండ్ చేశారు.

ముగిసిన 'దక్షిణ మధ్య క్షేత్ర ఖేల్ ఖూదో' పోటీలు



మెమెంటోలు ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్ నాగేశ్వరరావు

బండ్లగూడ: విద్యార్థులు అన్ని రంగాల్లో పాల్గొన్నప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని విద్యాభారతీ దక్షిణ మధ్యక్షేత్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ నాగేశ్వరరావు అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శారదాధామంలో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర ఖేల్ ఖూదో పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన టీమ్‌లకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శరీరం, మనస్సు ఆరోగ్యంగా ఉంటనే ఏదైనా సాధించవచ్చన్నారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యా భారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, సహ కార్యదర్శి వాసిరెడ్డి వినోద్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ శరత్‌చంద్ర ప్రకటించారు. నేడు ఉదయం 10 గంటలకు కార్పొరేషన్ పరిధిలోని 6,7,9,10,11వ డివిజన్‌లలో రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నామన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరై అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

చికిత్స పొందుతూ.. వృద్ధుడి మృతి

అత్తాపూర్: గుర్తు తెలియని ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 17న ఓ గుర్తు తెలియని వ్యక్తి పడిఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా.. 65–70 ఏళ్లున్న వృద్ధుడు అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని గమనించి, ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వివరాలు సేకరించేందుకు ప్రయత్నించగా.. స్థానికంగా భిక్షాటన చేస్తూ.. రోడ్డుపైనే ఉండేవాడని స్థానికులు చెప్పారన్నారు. చికిత్స పొందుతూ ఈ నెల 1న మృతి చెందాడని, మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే ఉస్మానియా మార్చురీ సిబ్బంది, అత్తాపూర్ పోలీసులను సంప్రదించాలని కోరారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతరాజు

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భవన రుషి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయానికి కాలనీ అధ్యక్షుడు దొంతరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో పోచమ్మ దేవాలయ నిర్మాణానికి కాలనీవాసులు చందా రూపంలో నిధులు అందించారన్నారు. దేవాలయ నిర్మాణం పూర్తి చేయడానికి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యతలు తీసుకుంటుందన్నారు. ఏర్వ సత్యనారాయణ, కాశిగారి యాదగిరి, బండారి యాదగిరి, అధ్యక్షుడు దొంతరాజు, సామల యాదయ్య, చిరంజీవి, ఆంజనేయులు, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుదీన్ అన్నారు. ఆదివారం ఆయన మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్, బీసీ రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారు ఆ విషయం తన దృష్టికి తెస్తే వారికి సరైన సలహాలు, సూచనలు ఇచ్చి వారి దరఖాస్తులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటాయన్నారు. ప్రభుత్వం మైనార్టీలు, దళితులు, బీసీలకే కాకుండా దివ్యాంగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. చాలా మందికి ఈ సంక్షేమ పథకాల వివరాలు తెలియవని ఆయన పేర్కొన్నారు. తమ ఏరియాలోని మజ్లిస్ నాయకులకు గానీ సంబంధిత కార్యాలయాలకు గానీ వెళ్లి సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకోని అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కార్వాన్ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన అన్నారు.

కందికొండ శ్రీనివాస్‌కు ఉత్తమ టీచర్ అవార్డు



అబిడ్స్: ఆటపా రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శి కందికొండ శ్రీనివాస్‌కు ఉత్తమ టీచర్ అవార్డు లభించింది. లక్డీకాపూల్‌లోని ఆటపా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు మల్లి పెద్ది శంకర్‌తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు అవార్డు గ్రహీత శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. నల్లమల్ల అటవీప్రాంతాంలోని మన్ననూర్‌కు చెందిన శ్రీనివాస్ రాష్ట్ర స్థాయలో ఉత్తమ బెస్ట్ టీచర్ అవార్డు పొందడం గర్వకారణంగా ఉందని వారన్నారు. ఆటపా తరపున హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ..జీవితాంతం విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి




మాట్లాడుతున్న సౌత్‌జోన్ అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్

గౌలిపురా: తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య సూచించారు. ఇటీవల మొగల్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు గ్రూపుల యువకుల మధ్య జరిగిన గొడవ నేపథ్యంలో శనివారం రాత్రి ఆయన పోలీస్ స్టేషన్‌ను సందర్శించి మొగల్‌పుర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి తగిన సూచనలు, సలహాలు చేశారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని అనవసరంగా వృథా చేసుకోకుండా క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు అనే విషయాలపై కన్నేసి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్‌జోన్ అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్, చత్రినాక ఏసీపీ జీ.రమేష్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేయించుకోవాలి

జియాగూడ: అర్హులందరూ ఓటు నమోదు చేయించుకోవాలని జియాగూడ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నరహరిచారి అన్నారు. ఆదివారం జియాగూడలోని శాంతినగర్‌లోని శ్లోకా స్కూల్‌లో పోలింగ్ స్టేషన్ 15, 16, 17, 18 బూత్‌ల పరిధుల్లోన్ని 18 ఏళ్లు నిండిన వారికి ఓటు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మనోజ్‌కుమార్, రఘునాథ్, అంగన్‌వాడీ టీచర్లు పునిత, కృష్ణవేణి, భాగ్యరేఖ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



చార్మినార్: తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులకు వెంటనే బదిలీలు చేపట్టాలని టీజీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ భాస్కర్ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదివారం కలిసి కోరారు. డిగ్రీ కాలేజీ అధ్యాపకుల 2018 తర్వాత బదిలీలు జరుగలేదు. ఐదేళ్ల నుంచి బదిలీలు జరుగనందున వెంటనే టీచర్స్‌తో పాటు బదిలీలు చేప్పట్టాలని అతను మంత్రిని కోరారు. విద్యాశాఖ మంత్రి సానుకూలంగా స్పందించి త్వరగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్‌కుమార్, బీరయ్య, డాక్టర్ అడవి రాజు ఉన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే గోషామహల్ అభివృద్ధి



మంత్రికి సమస్యలు వివరిస్తున్న ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ హయాంలోనే కోటాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలు సమస్యలను మంత్రి తలసానికి వినతిపత్రం ద్వారా బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. నగరంలో నిరుపేదలకు డబుల్‌బెడ్ రూమ్‌లు పంపిణీ ప్రారంభించామన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా మంత్రి తలసాని సహకారంతో పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం



లాలమ్మ గార్డెన్‌లో రోడ్డుపై నిలిచిన వరద నీరు

మణికొండ: రాత్రంతా ఉక్కపోతగా ఉన్న వాతావరణం తెల్లవారే సరికి భారీవర్షంతో చల్లబడింది. గండిపేట మండల పరిధిలోని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో ఆదివారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దీంతో మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అంజలిగార్డెన్, లాలమ్మగార్డెన్, మణికొండ గ్రామం, సెక్రటేరియట్ కాలనీల్లో వరదనీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

- నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంతో పాటు బాలాజీనగర్‌కాలనీలో రోడ్లపై వరదనీరు నిలిచింది. పలు చోట్ల అపార్టుమెంట్‌లలోకి వరదనీరు రాకుండా ఇసుకబస్తాలను అడ్డుగా వేసి జాగ్రత్తలు తీసుకున్నారు. ఆదివారం కావటంతో ప్రజలు బయటకు రాకపోవటంతో పెద్దగా ఇబ్బంది కలగలేదు. వాతావరణ శాఖ సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించారని, ప్రజలు అత్యవసరమైతేనే బయటికి రావాలని మున్సిపాలిటీల అధికారులు సూచించారు.



అంజలిగార్డెన్‌లో జలమయమైన రోడ్డు